జగనన్న కాలనీ గృహ లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సృజన

పదోన్నతులు కల్పిస్తున్నట్లేనా?

మరోసారి ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా - అనుమానం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఇదిగో పులి అదిగో తోక అన్నచందంగా రాష్ట్ర విద్యాశాఖ ఉపాధ్యాయుల పదోన్నతులపై తాత్సారం చేస్తుంది. పదోన్నతులపై మరోసారి ఉత్తర్వులను విడుదల చేయడం పట్ల ఉపాధ్యాయులు అనుమా నాలు వ్యక్తం చేస్తున్నారు. శాశ్వత ప్రాతిపాదికన ఈసారైనా పదోన్నతులు కల్పిస్తారేమోనని ఆశగా ఎదురుచూస్తున్నారు. కర్నూలు జిల్లాలో దాదాపుగా 1126 మందికి పైగా ఉపాధ్యాయులకు పదోన్న తులు కల్పించారు. ఎస్‌జిటి ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్లుగా, స్కూల్ అసిస్టెంట్లకు గ్రేడు 2 ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులను గతంలో కల్పించారు. పని సర్దుబాటు పేరుతో పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు ఆయా స్థానాలను కూడా కేటాయించి అక్కడి నుండి విద్యాశాఖ వారితో పనులు కూడా చేయిస్తుంది. తాత్కాలిక పదోన్నతుల కింద పొందిన ఉపాధ్యాయులకు నెలకు రూ.2500 గౌరవ వేతనం చొప్పున ఇస్తూ ఎలాంటి ఇంక్రిమెంట్లు లేకుండా నిర్వహించారు. ఉపాధ్యా యులు కూడా అయిష్టంగా పదోన్నతుల ప్రక్రియపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యా శాఖ మాత్రం ఉపాధ్యాయులకు తాత్కాలిక పదోన్నతుల ప్రక్రియను యధావిధిగా నిర్వహి ంచింది. పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు ఎలాంటి ఇంక్రిమెంట్లు లేకుండా కేవలం గౌరవ వేతనం కింద విధులను నిర్వహించడం పట్ల ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను తాత్కా లికంగా కాకుండా శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలని డిమాండ్ చేశాయి. గత విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా తాత్కాలిక పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులను పనిచేస్తున్న ప్రాంతాల నుండి రిలీవ్ చేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులను కూడా జారీ చేసింది. ఇప్పుడు మరోసారి ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియపై జిఒలను విడుదల చేయడం పట్ల విద్యాశాఖ వ్యవహార శైలిపై ఉపాధ్యాయులు గగ్గోలు పెడుతున్నారు.. మరోసారి ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలను తయారుచేసి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి విల్లింగ్ లేదా నాన్ విల్లింగ్ ప్రక్రియను కూడా నిర్వహించాలని విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వులలో పేర్కొంది. ఇప్పటికే గతంలో తాత్కాలికంగా పదోన్నతులు పొందిన ఉపాధ్యాయు లు ఆ ప్రాంతంలో వెళ్లి పని చేయడానికి సిద్ధమ య్యారు. వేసవి సెలవులు ముగియగానే వారిని అక్కడనుండి రిలీవ్ చేసి పాత స్థానాలకే కేటాయి ంచారు. పదోన్నతుల ప్రక్రియపై విద్యాశాఖ వ్యవహ రిస్తున్న శైలి పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పదోన్నతుల ప్రక్రియను చేపడితే శాశ్వతంగా ఉపాధ్యాయులకు ఇంక్రిమెంట్లు స్కూల్ అసిస్టెంట్ క్యాడర్‌తో సమానంగా వేతనం చెల్లింపు తదితర సౌకర్యాలు కల్పించాలని గౌరవ వేతనం పేరుతో పదోన్నతులను నిర్వహించ రాదని ఉపాధ్యాయ సంఘా లు డిమాండ్ చేస్తున్నాయి. ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను జిఒ ప్రకారం త్వరగా పూర్తిచేసి యధావిధిగా పాత స్థానాలని కేటాయించా లని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

శాశ్వత ప్రాతిపదికన పదోన్నతులు చేపట్టాలి

- రవికుమార్ జిల్లా సహాధ్యక్షుడు యుటిఎఫ్

ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను శాశ్వత ప్రతిపాదికన నిర్వహించాలి. గతంలో తాత్కాలికం పని సర్దుబాటు పేరుతో నిర్వహి ంచి ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది. ఇప్పుడు పూర్తి స్థాయిలో పదోన్నతులను చేపట్టి స్కూల్ అసిస్టెంట్ గ్రేడ్2 ప్రధాన ఉపాధ్యాయుల క్యాడర్ ఇంక్రిమెంట్లను చెల్లించాలి.

ఉత్తర్వుల ప్రకారం పదోన్నతుల ప్రక్రియ నిర్వహణ

- సామ్యూల్ పాల్ అసిస్టెంట్ డైరెక్టర్ విద్యాశాఖ

ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను పూర్తిస్థాయిలో విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం పదోన్నతులు కల్పిస్తున్నాం. మరోసారి ఉపాధ్యాయులకు పదోన్నతుల కల్పనపై కౌన్సిలింగ్ నిర్వహించి విల్లింగ్ తీసుకొని పూర్తి చేస్తాం. ఈసారి తాత్కాలిక ప్రతిపాదికన కాకుండా శాశ్వత ప్రాతిపదికన పదోన్నతులు కల్పిస్తున్నాం.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి-పత్తికొండ

నవరత్నాలు పేదలందరికీ ఇళ్లకు సంబంధించి స్టేజ్ కన్వర్షన్‌లో పురోగతి సాధించడంలో కీలక పాత్ర పోషించాలని మండల స్థాయి అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశించారు. బుధవారం పత్తికొండ మండల కేంద్రంలో నవరత్నాలు పేదలం దరికీ ఇళ్లు పథకంలో భాగంగా పెద్దహుల్తి జగనన్న కాలనీలో చేపడుతున్న ఇళ్ళ నిర్మాణాలను పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ పత్తికొండ మండల కేంద్రంలోని పెద్దహుల్తిలోని ఇళ్ల నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ సిబ్బందిని ఆరా తీయగా లేఅవుట్‌లో మొత్తం 121 ఇళ్లు మంజూరు అయ్యా యని, వాటిలో బేస్మెంట్ లెవెల్ - 72, రూఫ్ కాంక్రీ ట్ లెవెల్ - 11, రూఫ్ లెవెల్ - 04, బిలో బేస్మెంట్ లెవెల్ - 13, పూర్తయిన ఇళ్లు - 05 మిగిలనవి 16 ఇంకా మొదలు కాలేదని హౌసింగ్ సిబ్బంది జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయడంతో పాటు నిర్మాణానికి అవసరమైన సామగ్రిని తక్కువ ధరకే అందజేస్తుందన్నారు. అలాంటప్పుడు ఇళ్ల నిర్మాణాల లో మెరుగైన పురోగతి చూపేలా హౌసింగ్ సిబ్బంది, ఎంపిడిఒ చర్యలు తీసుకోవాలన్నారు. లేఅవుట్‌లో మంజూరైన 121 లబ్ధిదారులకు సంబంధించి అంద రికీ ఆర్థిక సాయం, స్వయం సహాయక సంఘాల ద్వారా రుణ సదుపాయం అందిందా లేదా అని ప్రతి ఒక్కరి వివరాలు పరిశీలించాలని సచివాలయ సంక్షేమ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎపిఎం సమన్వ యంతో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ఇంకా మొదులు కానీ, బేస్మెంట్ లెవెల్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను స్టేజ్ కన్వర్షన్ చేసే దిశగా లబ్ధిదారులను ప్రోత్సహిం చాల్సిన బాధ్యత ఎంపిడిఓ తీసుకోవాలన్నారు. బేస్మెంట్ లెవెల్ నుంచి పూర్తి చేయించే బాధ్యత ఎఇలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆర్‌డిఒ మోహన్‌దాస్, తహశీల్దార్ విష్ణువర్ధన్, ఎంపిడిఓ పార్థసారథి, హౌసింగ్ డిఇ గురుప్రసాద్, ఎఇ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రోడ్ల విస్తరణ పూర్తికి కలెక్టర్ ఆదేశం

పత్తికొండలో రోడ్ల విస్తరణ పనులను వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పత్తికొండ ఆడిఒ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ , పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవితో కలిసిరోడ్ల విస్తరణకు సంబంధించిన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం క్షేత్ర స్థాయిలో రోడ్ల విస్తరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ పత్తికొండ మండల కేంద్రంలో రోడ్ల విస్తరణ ప్రాజెక్టుకు సంబంధించి.2.5 కిలోమీటర్లు భూ సేకరణకు గ్రామసభ నిర్వహించి జూన్ 15వ తేదీ నాటికి స్థానిక ఎమ్మెల్యే సహకారం తో పూర్తిచేయాలని ఆదేశించామన్నారు. ఈరోజు రోడ్ల విస్తరణలో భాగంగా ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్, ఎలక్ట్రిసిటీ, తదితర డిపార్టుమెంట్లతో సమీక్ష నిర్వహించామ న్నారు. ఈ సంవత్సరం ఆఖరికి రోడ్ల విస్తరణ పూర్తి చేసి కొత్తరోడ్లను కూడా నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు ఇరిగేషన్ శాఖ వారితో సమీక్ష నిర్వహిస్తూ జిల్లాలో ఎన్ని చెరువులు ఉన్నాయి ? అందులో పత్తికొండ నియోజకవర్గం లో ఎన్ని చెరువులు ఉన్నాయని ఆరా తీశారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 68 చెరువులు ఉన్నాయని అందులో పత్తికొండ నియోజకవర్గంలో 35 చెరువులు ఉన్నాయన్నారు. వీటన్నిటిలో నీరు నింపడానికి అవకాశం ఉంది కానీ పత్తికొండ దగ్గర ఉన్న మధనంతపురం తుగ్గలి, పెరవల్లి చెరువుకు నీరు నింపడం కోసం రాతన గ్రామం దగ్గరలో 400 మీటర్లు భూ సేకరణ చేయాల్సిఉందని కలెక్టర్‌కు ఇరిగేషన్ ఎఇ వివరించారు. స్పందించిన కలెక్టర్ 400 మీటర్ల భూమిసేకరణకు ప్రతిపాదనలు తయారుచేసి ఆర్‌డిఒకు పంపించాలన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ పత్తికొండ గ్రామ ప్రజల చిరకాల వాంఛ రోడ్లు విస్తరణ కార్యక్రమాన్ని మన గౌరవ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి నెరవేరుస్తున్నందుకు ప్రజల తరఫున ఆమె కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఆర్డిఓ మోహన్ దాస్, పత్తికొండ తహసిల్దార్ విష్ణువర్ధన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో రోడ్ల విస్తరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీదేవితో పరిశీలిస్తున్న కలెక్టర్ సృజన

22న కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి

- వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాశక్తి-గూడూరు

ఉపాధి కూలీలతో కలిసి సమస్యలతో కూడిన కరపత్రాన్ని విడుదల చేస్తున్న వ్యకాసం నాయకులు

ఉపాధి హామీ చట్టం రక్షణకు ఈ నెల 22న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలో ఉపాధి కూలీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి.నారాయణ, మండల నాయకుడు జె.మోహన్ కోరారు. మండల పరిధిలోని కె.నాగలాపురం గ్రామంలో బుధవారం ఉపాధి కూలీలతో కలిసి సమస్యలతో కూడిన కరపత్రాన్ని విడుదల చేశారు. పని ప్రదేశంలో కూలీలకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కెవి.నారాయణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయడానికి కుట్ర పన్నుతుందని, వ్యవసాయ పనులు లేనప్పుడు ఉపాధి హామీ పథకం పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వేసవి కాలంలో ఏ పనులు దొరక్క వ్యవసాయ కూలీలు మొదలుకొని డిగ్రీ చదువుతున్న యువతీ యువకులకు వరకు ఉపాధి పనులు వెళ్తున్నారని, ఉపాధి చట్టం ఉండబట్టి పేదలకు పట్టెడు అన్నం దొరుకుతుందన్నారు. ఇటువంటి చట్టానికి మరింత నిధులు అమలు చేయాల్సిన కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి చట్టాన్ని ఎత్తివేసి పేద ప్రజల పొట్ట కొట్టాలని చూస్తుందన్నారు. బడా పెట్టుబడిదారులకు కార్పొరేటర్లకు రూ.లక్షల కోట్లు సబ్సిడీగా ఇస్తున్న బిజెపి ప్రభుత్వం పేదలకు నిధులు తగ్గిస్తుందన్నారు. ఒకేసారి ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే పేదలు తిరగబడతారని భయంతో ఈ పథకంలో అనేక షరతులు పెట్టిందన్నారు. ఒక్క పూట బదులు రెండు పూటలు పనిచేయాలని ఒత్తిడి చేస్తున్నారని, వెంటనే రెండు పూటల పని విధానాన్ని రద్దు చేయాలని అలాగే అలవెన్స్ 40శాతం ఇవ్వాలని, 100 రోజు పనులను పూర్తయిన కుటుంబానికి అదనంగా పనులు కల్పించి మంచి నీళ్లు, పారా, తట్టా, గడ్డపార పద్దులకు ఇచ్చే డబ్బులు నిలిపివేశారని తెలిపారు. పేద ప్రజలకు హింసను పెడుతున్నారని అందుకే ఈనెల 22న ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కార్మిక సంఘం మండల నాయకులు అయ్యన్న, రవి, ప్రతాప్, మునియప్ప, సుంకన్న , దేవరాజు, నాగమద్దిలేటి , నాగరాజు పాల్గొన్నారు.

స్వదేశీ టెక్నాలజీతో బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు

- మారుమూల గ్రామాలకు ఫైబర్ ఇంటర్నెట్

- కర్నూలు జనరల్ మేనేజర్ జి.రమేష్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

భారత ప్రభుత్వ రంగ సంస్థ బిఎస్ఎన్ఎల్ త్వరలో దేశీయంగా తయారు చేసిన అత్యాధునిక టెక్నాలజీతో 4జి సేవలు ప్రారంభిస్తామని బిఎస్ఎన్ఎల్ కర్నూలు జనరల్ మేనేజర్ జి. రమేష్ తెలిపారు. మే 17న బుధవారం ప్రపంచ టెలి కమ్యూనికేషన్ దినోత్సవం సందర్భ ంగా వినియోగదారులందరికీ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత్ ఫైబర్ ఇంటర్నెట్ ద్వారా మారుమూల గ్రామాలకు ఫైబర్ ఇంటర్నెట్ సౌకర్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల వారికి కేవలం రూ.399 లకే 30 ఎంబిపిఎస్ స్పీడుతో అపరిమితమైన ఇంటర్నెట్ , పట్టణ ప్రాంతాల వారికి రూ.449లకే అందిస్తున్నామని తెలిపారు. ఇటీవలే కొత్తగా ఐపి టివి సర్వీసులను ప్రారంభించామని, ఒకే ఫైబర్ ద్వారా ఇంటర్నెట్, వైఫై , టెలిఫోన్ , టివి, సర్వీసులను అందిస్తున్నామన్నారు. ఐపిటివి సర్వీసులను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

డివైఎఫ్ఐ నూతన కమిటీతో జిల్లా కార్యదర్శి నగేష్

డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

మండల అధ్యక్ష కార్యదర్శులుగా సోమశేఖర్ ప్రభాకర్

ప్రజాశక్తి -మద్దికేర

మద్దికేర మండల కేంద్రంలో డివైఎఫ్ఐ మండల కమిటీ ఏర్పాటు చేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. సమావేశానికి హాజరైన డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ మాట్లాడుతూ అందరికీ విద్య అందరికీ ఉపాధి కావాలంటూ 1980వ సంవత్సరం పంజాబ్ రాష్ట్రంలోని లూధియానా నగరంలో ఏర్పాటైన డివైఎఫ్ఐ అనేక ఉద్యమాలు సేవా కార్యక్రమాలు చేసి ప్రస్తుతం భారతదేశంలోని అతిపెద్ద యువజన సంఘం ఎదిగిందని తెలిపారు. నిరంతరం యువతీ యువకుల సమస్యల పైన పోరాడుతున్న సంఘం డివైఎఫ్ఐ అని తెలిపారు. నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని నిరుద్యోగ యువతకు మోసం చేసి దేశంలో ఎన్నడూ లేనంత నిరుద్యోగాన్ని పెంచి పోషించాడని అన్నారు. అనంతరం డివైఎఫ్ఐ మద్దికేర మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష కార్యదర్శులుగా సోమశేఖర్ ప్రభాకర్ ఉపాధ్యక్షులుగా ప్రకాష్ రఫీ కార్యదర్శిగా గోవర్ధన్ వీరేందర్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్ బాషా, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రవి పాల్గొన్నారు.

సిపిఎం నాయకులు జి .ఏసుకు పితృవియోగం

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

సిపిఎం నగర కమిటీ సభ్యులు జి.ఏసు తండ్రి జి.మునెప్ప బుధవారం సాయంత్రం అకాల మరణం చెందారు. మునెప్ప కూలీ పనులు చేస్తూ జీవించే వారు. ఆయనకు ముగ్గురు కుమారులు పెద్ద కుమారుడు జి ఏసు కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కార్యకర్తగా, ప్రజాశక్తి దినపత్రిక ఏజెంటుగా విధులు నిర్వహిస్తున్నారు. పార్టీలో పని చేయడానికి తండ్రి జి మునెప్ప పూర్తిగా సహకరించే వారు గత రెండేళ్ల క్రితం తల్లి మరణించింది. ఇప్పుడు తండ్రి మరణంతో ఏసు తీవ్ర మనస్తాపం చెందారు. జి.మునెప్ప మరణవార్త తెలియగానే సిపిఎం నగర కార్యదర్శి టి.రాముడు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె.సుధాకరప్ప నగర కమిటీ సభ్యులు ఎస్.మహమ్మద్ రఫీ కెవిపియస్ నగర అధ్యక్షుడు యస్ రోశయ్య, పి వెంకటస్వామి ఎంకె. గోకారి ఎం. నాగేష్ టి వెంకటేష్ లు జి మునేప్ప పార్థివ దేహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత

దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సంతోషరావు వెల్లడి

ప్రజాశక్తి కర్నూలు కార్పొరేషన్

సమావేశంలో మాట్లాడుతున్న సంతోషరావు , వేదికపై ఉన్నతాధికారులు

వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు స్పష్టం చేశారు. బుధవారం కర్నూలుకు వచ్చిన ఆయన కర్నూలు, నంద్యాల జిల్లాల విద్యుత్ అధికారులతో డివిజన్ల వారిగా సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా పురోగతిని అడిగి తెలుసుకొని పలు సూచనలు జారీ చేశారు. ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ లక్ష్యాలను సాధిస్తున్నట్లు చెప్పారు. రైతులు, వినియోగదారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ఇందన శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశించారన్నారు. ఆ దిశగా పనులు ముందుకు వెళు తున్నట్లు పేర్కొన్నారు. గత ఏడాది (2022-23) విద్యుత్ అత్యధిక డిమాండ్ రాష్ట్రంలో 12,293 మెగావాట్లు ఉండగా తమ సంస్థ పరిధిలో 5,555 మెగావాట్లు ఉందన్నారు. ఒక్కరోజు విద్యుత్ వాడకం రాష్ట్రంలో 234.15 మిలియన్ యూనిట్లు ఉండగా తమ సంస్థ పరిధిలో 91.89 మిలియన్ యూనిట్లు ఉందన్నారు. ఈ ఏడాది (2023-24) విద్యుత్ అత్యధిక డిమాండ్ రాష్ట్రంలో 12,465 మెగావాట్లు ఉండగా తమ సంస్థ పరిధిలో 5,162 మెగావాట్లు, ఒక్కరోజు విద్యుత్ వాడకం రాష్ట్రంలో 246.95 మిలియన్ యూనిట్లు ఉండగా తమ సంస్థ పరిధిలో 91.63 మిలియన్ యూనిట్లు ఉందన్నారు. గత నాలుగేళ్లలో తమ సంస్థ పరిధిలోని కర్నూలు, వైఎస్ఆర్ కడప, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు ఉమ్మడి జిల్లాలో 2.19లక్షల మంది రైతులకు ఉచిత కనెక్షన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. రైతులకు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లతో పాటు స్తంభాలు, ఇతర సమాగ్రికి కొదువ లేదన్నారు. ముఖ్యంగా జగనన్న నవరత్నాలు పథకాలు అమలు చేస్తున్నట్లు తమ సంస్థలో కూడా నవరత్నాలు (తొమ్మిది పథకాలు అమలుకు చర్యలు తీసుకుం టున్నామని, వాటికి కావాల్సిన ని ధులకు, సామాగ్రికి కొరత లేకుండా సరఫరా చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డైరెక్టర్ కె. శివప్రసాద్‌రెడ్డి, సిజిఎంలు కె. గురువయ్య, కెఆర్ఎస్ ధర్మజ్ఞాని, కె. విజయకుమార్రెడ్డి, కర్నూలు ఆపరేషన్స్ ఎస్ఇ ఎం. ఉమాపతి, ఇతరఇఇలు, డిఇలు, ఎఇలు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే, ఆధ్వర్యంలో కల్లూరు అర్బన్ 20 వార్డ్ 52 వ సచివాలయం పరిధిలో గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే వార్డులోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించా లని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు గతంలో ఎన్నడూ చేయనన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ లు ఏ.నాగ లక్ష్మీరెడ్డి, సంగాల సుదర్శన్ రెడ్డి, దండు లక్ష్మీకాంత్ రెడ్డి, కల్లూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ శివ శంకర రెడ్డి, వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంతు రెడ్డి, మైనారిటీ విభాగం నంద్యాల జిల్లా అధ్యక్షుడు యూనిస్ బాష, నాయకులు వైజా బాలచంద్ర రెడ్డి, బీమా శంకర్ రెడ్డి, పెద్దటేకూరు హనుమంత రెడ్డి వార్డు నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే ఎంఎ.హాఫీజ్‌ఖాన్

ముఖ్యమంత్రి జగన్‌ను ఆశీర్వదించండి

ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ హాఫీజ్ ఖాన్ అన్నారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో 2వ వార్డ్ 4, 5వ సచివాలయం పరిధిలో ఉన్న జీ.బి మస్జీద్ లైన్, గడియారం హాస్పిటల్, అలీషార్ బాగ్ వీధిలో వార్డ్ ఇంచార్జి ఫైరోజ్ తోపాటు పలువురు వైసిపి నాయకులు, అధికారులతో కలసి గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకొని, పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డ్ ఇంచార్జి జిల్లా వాక్ఫ్ బోర్డు మెంబెర్ ఫైరోజ్, 3వ వార్డ్ ఇంచార్జి ఖాదర్ బాషా, వైసీపీ వార్డ్ నాయకులు అస్లాం, మున్నా, చాంద్ బాషా, అనురాధ, హీరా కుమార్, హుస్సేన్, వెంకట్ , సాహెబ్, నాగబాయ్, కిట్టు, కుమార్, రాము, అనితబాయ్, ఇక్బాల్, షబ్బీర్ ఖాన్, అస్లాం బాషా, ఖుద్దుస్, చంద్, ఎలక్ట్రికల్ ఏ.ఈ,లు లైటింగ్ సూపరింటెండెంట్ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎడిఎ

నకిలీ విత్తనాల పట్ల జాగ్రత్త : ఎడిఎ

ప్రజాశక్తి - సి బెళగల్

ఖరీఫ్ సాగుల సందర్భంగా నకిలీ విత్తనాల పట్ల జాగ్రత్త వహించి కొనుగోలు చేయాలని ఏడిఏ సాలురెడ్డి రైతులకు సూచించారు. బుధవారం బెళగల్‌లోని రైతు భరోసా కేంద్రాలను ఆయన తనిఖీ చేసి, స్టాకు వివరాలను తెలుసుకున్నారు. ఎరువులు, మందులు కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్‌సిలు శ్రీలత, వెంకటేస్వర్లు, మధుమతి, సిబ్బంది పాల్గొన్నారు.

నరసప్ప కొండపై కదిలిన యంత్రాంగం

- నిపుణుల బృందం పరిశీలన

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎస్సీ కాలనీలో గత నెల 11వ తేదీన ఎండ వేడిమికి కొండ చీలికలు ఏర్పడి స్థానిక ప్రజలు భయాం దోళనకు గురైన విషయం విధితమే. దీనిపై ఎట్టకేలకు జిల్లా యంత్రాంగం కదలి తగిన చర్యలు చేపట్టేందుకు సిద్ధమైంది. బుధవారం ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా నుంచి వచ్చిన బ్లాస్టింగ్ రిటెన్షన్ నిపుణుల బృందం నరసప్ప కొండను పరిశీలించింది. సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ కొండ నుంచి ప్రజలకు ఎలాంటి ప్రమాదం సంభవించకుండా రిటెన్షన్ హోల్ ప్రక్రియ ద్వారా రక్షణ చర్యలు చేపట్టి తర్వాత తదుపరి చర్యల గురించి నిర్ణయం తీసుకుం టామని అన్నారు. అందుకు తగిన ప్రణాళికను సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు నివేదించనున్నట్లు వారు తెలిపారు. వీలైనంత త్వరగా తగిన చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, మండల తహసిల్దార్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

నిపుణుల బృందంతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

సమావేశంలో మాట్లాడిన ఆనంద్ బాబు

ఊరూరా సుందరయ్య వర్ధంతి : కెవిపిఎస్

ప్రజాశక్తి - ఆదోని

ఆంధ్ర రాష్ట్ర దళితోద్ధారకుడు, ఆదర్శ రాజకీయ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని మే 19న ఊరూరా నిర్వహి ద్దామని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనంద్ బాబు, మండల కార్యదర్శి బి తిక్కప్ప పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్‌లో మండల అధ్యక్షులు మునిస్వామి అధ్యక్షతన జరిగిన మండల స్థాయి కెవిపిఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని, అంటరానితనం నేటికి కొనసాగుతున్నదని, ఆదోని డివిజన్ ప్రాంతంలో అది మరింత ఎక్కువగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అణగారిన వర్గాల పట్ల కొనసాగుతున్న ఈ అసమాన వ్యవస్థకు వ్యతిరేకంగా పని చేసిన పూలే, అంబేద్కర్, సుందరయ్య, పెరియార్ల స్ఫూర్తితో ఏర్పడ్డ కెవిపిఎస్ వారి ఆశయాలకు పునరంకితమై పని చేస్తోందన్నారు. దళిత వాడల సమస్యలపై 19న పోరును కొనసాగించాలని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ మండల ఉపాధ్యక్షులు పరమేష్, నాయకులు వీరేష్, లాజర్, బంగారి, నగురూరు సిద్దప్ప, ఉలిగేష్, ఎల్లప్ప, జీవరత్న, నాగేంద్ర, వీరాస్వామి, ఏలీయా పాల్గొన్నారు.

బిజెపి కార్మికుల హక్కులను కాలరాస్తోంది

- సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ

జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - హోళగుంద

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందని సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని సమతగేరి గ్రామంలో నూతన హమాలీ సంఘం కమిటీని ఎన్నుకున్నారు. సిఐటియు మండల కార్యదర్శి సి.నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కే పి నారాయణస్వామి, సిపిఎం మండల కార్యదర్శి వెంకటేషు హాజరై సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు ఉద్యోగుల ద్వారా ఓట్లు వేయించుకున్న అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికులకు ఉద్యోగులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమతగేరి హమాలి సంఘం నూతన కమిటీ కార్యదర్శిగా గంగన్న, అధ్యక్షులుగా రాముడు, 10మందిని సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాగేష్, చంద్ర, రామాంజి, వెంకటేష్, రాముడు, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

గొంతులు ఎండుతున్నా పట్టించుకోరా ?

ప్రజాశక్తి - హోళగుంద

మండల కేంద్రమైన హోళగుందలోని 7వ వార్డులో తాగునీటి కొరతతో గొంతు ఎండుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తిన్నట్లు వ్యవహరిస్తున్నారని స్థానిక మహిళలు అన్నారు. బుధవారం నాడు స్థానిక వార్డులోని మహిళలు కాలి బిందెలతో ఆందోళన చేపట్టారు. వారం పది రోజులైనా తాగునీరు అందకపోవడంతో సంబంధిత అధికారులు తమకేమీ పట్టన్నట్లు వ్యవహరించడం బాధాకరం అన్నారు. ఎల్ఎల్‌సి కాలువ హోళగుందను అనుకుని ప్రవహిస్తున్నా తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీటి సమస్య తలెత్తకుండా చూడాలని వారు కోరుతున్నారు.

ఖాళీ బిందెల తో ఆందో ళన చేస్తున్న మహిళ లు

గృహ ప్రవేశ వేడుకల్లో రాంపురం రెడ్డి సోదరులు

ప్రజాశక్తి - మంత్రాలయం

మండల ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పియల్ జి.కృష్ణారెడ్డి నూతన గృహ ప్రవేశానికి ముఖ్య అతిథులుగా రాంపురం రెడ్డి సోదరులు హాజరయ్యారు. బుధవారం మండల పరిధిలోని తుంగభద్ర గ్రామంలో నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశ ఆహ్వానం అందుకున్న వైసిపి నాయకులు పెద్దాయన ఎమ్మిగనూర్ ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు వై సీతారామిరెడ్డి ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి పాల్గొని సత్య నారాయణ స్వామి వ్రతం పూజలో పాల్గొని మంగళ హారతులు ఇచ్చి ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగొద్దు

- స్పెషల్ ఆఫీసర్, డిఆర్డీఏ-పకెపి పిడిఎం

ప్రజాశక్తి - నందవరం

సమీక్ష సమావేశం మాట్లాడుతూన్న డిఆర్డీఏ పిడి

ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరగకుండా వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మిగనూరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, డిఆర్డీఏ-వైకెపి పిడిఎం వెంకట సుబ్బయ్య అన్నారు. బుధవారం ఎంపిడివో కార్యాలయంలో మండల అధికారులతో హౌసింగ్, జగనన్నకు చెబుదాం, స్పందన రీఓపెన్ అర్జీలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామ సచివాలయ ఆక్టివిటీస్, ఎపి సేవ సర్వీసెస్‌ను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని, స్పందన అర్జీలను నిశితంగా చదివి ప్రభుత్వ సూచనలను అనుసరించి అర్జిదారులకు సంతప్తికరమైన సమాధానము ఇచ్చి రీ ఓపెన్ కాకుండా చూసుకో వాలన్నారు. స్పందనలో నమోదు అయిన రెవెన్యూ సమస్యలు, మ్యుటేషన్, భూ సమస్యలపై వచ్చే అర్జీలకు సంతృప్తికరమైన ఎండార్స్మెంట్ ఇవ్వాలని తహసీల్దార్‌కు తెలియజేశారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడలని, గ్రామీణ నీటి సరఫరా అధికారులకు అదేశించి, హౌసింగ్‌పై మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బిబియల్ టు బియల్ అలాగే బియల్ టు కంప్లీషన్ స్టేజిలలో ప్రతి రోజు పురోగతి సాధించాలని, ప్రతి రోజు పని వ్యయం రూ. లక్షకు తగ్గకుండా జరగాలని హౌసింగ్ ఏఈని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద ఉపాధి కూలీలు పని చేసే విధంగా నిర్దేశించిన లక్ష్యాన్ని గడువులోగా పూర్తి చేయాలని డ్వామా ఎపిఒ తెలిపి, అంగన్వాడీ స్కూల్స్ లో పిల్లలకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ మెనూ ప్రకారం అన్ని అందించాలని ఐసిడిఎస్ అధికారులకు ఆదేశించారు. బాల్యవివాహలను అరికట్టాలని, దాని బాధ్యతను సంబంధిత సచివాలయ అడ్మిన్, సిబ్బంది తీసుకోవాలని తెలియజేశారు. రైతు భరోసా- పియం కిసాన్, రైతు పంట బీమా పథకం నందు మండలంలో ఎంత మంది లబ్దిపొందుతున్నారని, ఇంకను లబ్ధిపొందాల్సిన వాళ్ళు ఎంత మంది ఉన్నారని ఏవో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నిత్యానంత రాజు, ఎంపిడివో కృష్ణమూర్తి, ఎంఇఓ సుదర్శన రెడ్డి, ఎపియం వీరన్న, ఏవో స్రవంతి, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ ఎఇలు వెంకట రాముడు, జయన్న, హౌసింగ్, పంచాయతీ రాజ్, పంచాయతీ సెక్రటరీ లు గ్రామీణ నీటి సరఫరా అధికారులు, ఐసిడియస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బుగేని చెరువు పూర్తి చేసి తాగునీరు అందించాలి : సిపిఎం

ప్రజాశక్తి - కోసిగి రూరల్

బుగేని చెరువు నిర్మాణ పనులు సత్వరమే పూర్తి చేసి కోసిగి ప్రజలకు తాగునీరు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులువెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ రాముడు డిమాండ్ చేశారు. బుధవారం కోసిగి ప్రజల తాగునీటి కోసం నిర్మిస్తున్న బుగేని చెరువు నిర్మాణ పనులను సిపిఎం బృందం పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువు నిర్మాణ పనులు వేగవంతంగా జరగడంలేదని, ఇలా అయితే ఈ చెరువు నిర్మాణం పూర్తి కావడానికి అనేక రోజులు పడుతుందని వారు అన్నారు. కోసిగిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. కొన్ని వార్డుల్లో ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి కొచ్చి ఆందోళనలు చేస్తున్నారని అంతేకాకుండా నీటి కోసం ఘర్షణలు పడి తలలు పగలగొట్టుకున్న సంఘటనలు జరిగినాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి బుగేని చెరువు నిర్మాణ పనులను సత్వరమే పూర్తి చేసి కోసిగి ప్రజలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ఈ బృందంలో సిపిఎం కోసిగి మండల నాయకులు వీరేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ఆర్‌బికెల్లో విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉంచాలి

- వ్యవసాయశాఖ జెడిఎ వరలక్ష్మి

ప్రజాశక్తి - గోనెగండ్ల

రైతు భరోసా కేంద్రాలలో రైతులకు అవసరమైన విత్తనాలుఎరువులు పురుగుమందులను సిద్ధంగా ఉంచాలని జిల్లా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు పిఎల్ వరలక్ష్మి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో మండలంలోని రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి ఎమ్మిగ నూరు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ఎండి ఖాద్రీ అధ్యక్షతన ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వరలక్ష్మీ మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు గాను 220 క్వింటాళ్ల వేరుశనగ 90 క్వింటాళ్లు కంది జీలుగ 55 పిల్లి పెసర 25 కొర్ర 1.5 కింటాలు కేటాయించడమయినదని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెడిఎ వరలక్ష్మి

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

అనంతరం మండలంలోని ఎరువులు పురుగుమందులు క్రిమి సంహారకాలు అమ్మే ఇన్ పుట్ డీలర్లతో ఆమె సమావేశం నిర్వహించారు. విత్తన డీలర్లు లైసెన్స్ కలిగి ఉండడంతో పాటు బిల్లు బుక్కులు సోర్స్ ఆఫ్ సప్లై ఫైల్ మైంటైన్ చేయాలని సూచించారు. ప్రతి బిల్లు పుస్తకం నందు మండల వ్యవసాయ అధికారిచే సర్టిపై చేయించుకోవాలని అన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించిన కత్రిమ విత్తన కొరత సష్టించిన ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయించిన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఐ రాజా కిషోర్ ఆర్బికేల సిబ్బంది, వివిధ షాపుల యజమానులు పాల్గొన్నారు.

జల జాగరణ పోస్టర్లు ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

సిద్దేశ్వరం అలుగు నిర్మించాలి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

సిద్దేశ్వరం అలుగును నిర్మించాలని రాయలసీమ ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ నాగన్న డిమాండ్ చేశారు. బుధవారం డిటిఎఫ్ కార్యాలయంలో రాయలసీమ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాయలసీమ జలజాగరణ, (గోడపత్రికలు) పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగన్న మాట్లాడుతూ ఈనెల నెల 31నుంచి జూన్ 1తేదీ వరకు జరిగే జల జాగరణ దీక్షను జయప్రదం చేయాలని కోరారు. రాయలసీమ విద్యార్థి సంఘాల నాయకులు కృష్ణ, ఖాజా, నల్లారెడ్డి, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కార్యకృష్ణ, గట్టు తిమ్మప్ప, గోరంట్ల చంద్రశేఖర్, రామన్న, ఈశ్వర్ రెడ్డి, మాలతి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

కౌలు గుర్తింపు కార్డులతో రాయితీలు

ప్రజాశక్తి - మంత్రాలయం

రైతులతో మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి జీరా గణేష్

కౌలు రైతులు కౌలు గుర్తింపు కార్డులు పొందడం వల్ల ప్రభుత్వ రాయితీల ద్వారా లబ్ధి చేకూరుతుందని మండల వ్యవసాయాధికారి జీరా గణేష్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో కౌలు రైతు గుర్తింపు గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల అంగీకారంతో కౌలు రైతు గుర్తింపు కార్డులు తీసుకోవాలని సూచించారు. కౌలు గుర్తింపు కార్డులతో వైయస్సార్ రైతు భరోసా, వైయస్సార్ ఉచిత పంటల బీమా, వంటి పథకాలకు అర్హులౌతారని చెప్పారు. ఈ కార్డుతో విత్తనాలు, ఎరువులు రాయితీలు, పంటల మద్దతు ధర లభిస్తుందని పేర్కొన్నారు. కౌలు రైతు గుర్తింపు కార్డులు కేవలం 11 నెలలు మాత్రమే వర్తిస్తుందని భూముల యజమా నులకు ఎలాంటి నష్టం ఉండదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. కావున మండలంలోని కౌలు రైతులు గ్రామ విఆర్ఓ లను కలిసి కౌలు గుర్తింపు కార్డులు తీసుకోవాలని కోరారు. ఈ ఏడాది కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన వారు వైయస్సార్ రైతు భరోసాకు ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. రైతు భరోసాకు ఎంపికైన రైతుల పేర్లు ప్రతి రైతు భరోసా కేంద్రాల్లో జాబితాను అతికించడం జరిగిందని, రాని వారు ఈ నెల 18 వ తేదీ లోపు ధరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ నరసింహుడు విఎఎ లు సువర్ణ, మధుకర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు అశాస్త్రీయవిధానాలను విడనాడాలి

- 20న నిరసన ప్రదర్శన : డిటిఎఫ్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

విద్యారంగంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అప్రజాస్వామ్య, అశాస్త్రీయ, ఫాసిస్టు విధానాలను నిరసిస్తూ డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన మండల రెవెన్యూ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు డిటియాఫ్ రాష్ట్ర కార్యదర్శి గోట్ల చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు కరే కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిమ్మప్ప బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు స్థానిక డిటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేశారు.

ఈ సమావేశంలో గోట్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యారంగంలో కేంద్ర ప్రభుత్వము అనుసరిస్తున్న ఆశాస్రీయ, మనువాద, ఫెడరల్ వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని ఢిల్లీలో జరుగుతున్న మహిళ రెజ్లర్ల మహిళల ఉద్యమం పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలని, అన్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానము 2020ని తక్షణమే ఉపసంహరించాలని, సిలబస్ పాఠ్యాంశాల తగ్గింపు పేరిట మొగలుల పరిపాలన సంస్కరణలను, డార్విన్ జీవపరి ణామ సిద్ధాంతాన్ని తొలగించడాన్ని వంటి చర్యలను మానివేయాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వేసవి సెలవులలో ఉపాధ్యాయుల పట్ల అనుసరిస్తున్న నిర్బంధ విధానాలను నసించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డిటిఎఫ్ బాధ్యులు రామన్న, ఈశ్వర్ రెడ్డి, రంగస్వామి, గంగాధర్ పాల్గొన్నారు.

గోడపత్రికలో ఆవిష్కరిస్తున్న నాయకులు

ముమ్మరంగా గ్రంథాలయ నిర్మాణ పనులు

ప్రజాశక్తి - చిప్పగిరి

మండల కేంద్రమైన చిప్పగిరిలో రూ.20 లక్షలతో గంథాలయ నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులు పేర్కొన్నారు. బుధవారం నిర్మాణ పనులను ఆయన దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి గోవిందరాజులు మాట్లాడుతూ చిప్పగిరిలో గ్రంథాలయమునకు సొంత భవనం లేకపోవడంతో ప్రభుత్వం నూతన భవనం మంజూరు చేసిందన్నారు. ఈ పనులు త్వరగా జరుగుతున్నాయని సర్పంచ్ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, విద్యకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. నిర్మాణ పనుల విషయంలో, నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్న కాంట్రాక్టర్ చౌదరికి, సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. నిర్మాణ పనులు స్లాప్ వేస్తుండగా, గ్రంథాలయ అధికారి, రసూల్‌తో కలిసి సర్పంచ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలన్న, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయ నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ గోవిందరాజులు

అప్పర్ భద్రతో రాయలసీమ ఎడారి

ప్రజాశక్తి - నందవరం

నందవరం మండల పరిధిలోని రాయలసీమ స్టీరింగ్ కమిటీ, రాయలసీమ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నందవరం, కనకవీడు, మిట్ట సోమాపురం, కనుకవీడు పేట, నాగలదిన్నె, ముగతి, మాచాపురం తదితర గ్రామాల్లో విస్తృతంగా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా రాయలసీమ స్టీరింగ్ కమిటీ సభ్యులు నాగన్న, కృష్ణ, నల్లారెడ్డి, ఖాజాలు మాట్లాడుతూ పాలకుల చేతిలో తరతరాలుగా రాయలసీమ మోసపోతూనే ఉందని, అన్నీ ఉన్న అల్లుని నోట్లో శని అన్నట్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటి వరకు ముఖ్యమంత్రులైన సీమ ప్రాంత వాసులే ఉన్న రాయలసీమకు మాత్రం ఒరిగిందేమీ లేదన్నారు. దశాబ్దాల క్రితం విజయనగర రాజులు తవ్వించిన చెరువులు, బ్రిటీష్ వారి కాలం నాటి కాలువలు తప్పితే రాయలసీమకు సరైన నీటి ప్రాజెక్టులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సీమ వాసులు ఎన్నాళ్ళ గాను ఎదురు చూస్తున్న ఆర్డీఎస్ ఇంతవరకు పూర్తి చేయకపోవడం దారుణమని, మూలిగే నక్క మీద తాటికాయ పడ్డచందంగా ఇప్పుడు మధ్య కర్ణాటకలో అప్పర్ భద్ర ప్రాజెక్టు వచ్చి తుంగభద్ర జలాలకు ఎసరు పెట్టి రాయలసీమ భవిష్యత్తును ఆందోళనలో పడేసిందన్నారు. పాలకులు స్పందించి సంగమేశ్వర వద్ద బ్రిడ్జి కం బ్యారేజీని నిర్మించాలని, కృష్ణానది యాజమాన్య బోర్డ్‌ను కర్నూల్‌లో ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు, బజారి, కేశవ, రవీంద్ర పాల్గొన్నారు.

నదిలో దిగి నిరసన తెలుపుతున్న దృశ్యం

జెసికి సమస్యలను విన్నవిస్తున్న ఎమ్మెల్యే ఎర్రకోట

నియోజికవర్గ అభివృద్ధిపై కలెక్టర్‌తో ఎమ్మెల్యే ఎర్రకోట భేటీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

నియోజకవర్గ అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజనతో ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి కలిసి చర్చించారు. బుధవారం కర్నూలు కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్‌ని, జెసిలను ఎమ్మెల్యే మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.

పి కోటకొండలో వృద్ధురాలు మృతి

- అర్ధరాత్రి స్టేషన్ ముందు నిరసన

ప్రజాశక్తి- దేవనకొండ

మండల పరిధిలోని పి కోటకొండ గ్రామంలో బోయ కౌలుట్లమ్మ(65) అనే వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో చోటుచేసుకుంది. అయితే గ్రామంలోని రెండు కుటుంబాల మధ్య పొలం వివాదమే ఈ మృతికి కారణమని తెలుస్తుంది. మృతురాలు గత కొన్నేళ్ల క్రితం తమ్ముడు మల్లేపల్లి సుంకన్నకు మూడు ఎకరాల పొలాన్ని ఇచ్చిన్నట్లు సమాచారం. మృతురాలి కుటుంబ సభ్యులు తాము గతంలో ఇచ్చిన పొలాన్ని ఇవ్వాలని కోరారు. మల్లేపల్లి సుంకన్న కర్నూలు స్పందన కార్యక్రమంలో తమకు చెందిన భూమిని తమకే హక్కులు ఉన్నాయని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై భూపాలుడు మృతురాలి కుటుంబ సభ్యులను స్టేషన్‌కు పిలిపించి విచారించారు. ఎస్సై ఒత్తిడి వల్లే మృతురాలు కౌలుట్లమ్మ గుండెపోటుతో మృతి చెందిందని బుధవారం అర్ధరాత్రి సమయంలో మృతదేహాన్ని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి కుటుంబ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు పత్తికొండ సిఐ రామకృష్ణారెడ్డి పోలీస్ సిబ్బందితో హుటాహుటిన దేవనకొండ స్టేషన్‌కు వచ్చి మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడి మృతురాలి భర్త కౌలుట్లయ్య ఫిర్యాదు మేరకు మల్లెపల్లి సుంకన్న తోపాటు మరో ముగ్గురుపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భూపాలుడు తెలిపారు. జిల్లా స్పందన కార్యక్రమం ఫిర్యాదు మేరకే మృతురాలి కుటుంబ సభ్యులను విచారించడం జరిగిందని ఎలాంటి ఒత్తిళ్లు తాను చేయలేదని ఎస్ఐ తెలిపారు.

వైఫల్యాలను ప్రశ్నిస్తే కేసులు : జనసేన

ప్రజాశక్తి - ఆదోని

రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే కేసులు బనాయించడం, సిఐడి దాడులు చేయిస్తున్నారని ఆదోని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మల్లప్ప ఆరోపించారు. బుధవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నర ఏళ్ళు గడిచిన రాష్ట్రంలో ఒక్క సాగునీటి ప్రాజెక్టును వైసిపి ప్రభుత్వం పూర్తి చేయలేదన్నారు. ప్రత్యేక హోదా సాధించి తీరుతామని ప్రగల్భాలు పలికి అధికారంలోకి రాగానే సిఎం జగన్ మాటమార్చి మోసం చేశారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో నాయకులు రేణు వర్మ, శ్యామ్, రాజశేఖర్, తహెర్ వలి, పులి రాజు, వెంకటేశు, విజయ్, రాజశేఖర్, గోవిందు, శ్రీనివాసు, రాజు, అయ్యప్ప, సునీల్, ఉరుకుంద ఉన్నారు.

సమావేశంలో మాట్లాడిన మల్లప్ప

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, ADONI.
O.S.NO. 445/2019

Between:
K.Krishna Reddy ... Plaintiff
AND
Narasimhappa. Died by Lr's & others ... Defendants

NOTICE :

To:
1. Ullesh, S/o Late Narasimhappa, Hindu, aged about 35 years, Cultivator, R/o. 111, Madire Village, Adoni Mandal (Defendant no.3).
2. Suri, S/o Late Narasimhappa, Hindu, aged about 33 years, Cultivator, R/o. 111, Madire Village, Adoni Mandal (Defendant no.4).

Whereas the above named plaintiff has filed the above suit against you no.1 and 2. The Hon'ble Court was pleased to summon you no.1 and 2 by way of paper publication. Therefore You no.1 and 2 are hereby directed to appear before this Hon'ble Court on 04/07/2023 at 10.30 AM either in person or through your Advocate and file your objections if any, failing which the matter will be decided in your absence.

L.K. Jeevan Singh,
B.E.,L.L.B.,
Advocate for Plaintiff
21/40-A, S.K.D. Colony, 3rd Road,
ADONI-518301. Kurnool Dist.

మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అరెస్ట్

భూమా అఖిలప్రియ స్వగృహం వద్ద పోలీసులు

సమయపాలన లేని విద్యుత్ కోతలు

- ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలు
- రాత్రి సమయంలో దోమలతో జాగారం

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ కోతలు ఎడపెడా విధిస్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా, సమయ పాలన అంటూ లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు కరెంటు కోతలు విధిస్తుండడంతో ప్రజలు పగలు ఎండ వేడిమికి, రాత్రి ఉక్కపోతకు తట్టుకోలేక అల్లాడుతున్నారు.

కొత్తపల్లి మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ కోతలు ఇష్టారాజ్యంగా విధిస్తున్నారు. పగలు ఉష్ణోగ్రతలు దాదాపు 40 నుంచి 45 డిగ్రీల వరకు ఎండలు ఉన్నాయి. దీంతో ప్రజలంతా పగలు ఇళ్లలోనే ఉండి కూలర్లు, ఫ్యాన్లను ఆశ్రయించి గడుపుతున్నారు. ఇదే సమయంలో కరెంటు కోతలు ఉండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే రాత్రి సమయంలోనూ విద్యుత్ తీసివేస్తుండడంతో వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆరు బయట నిద్రిస్తే ఇటీవల కురిసిన వర్షాలకు దోమలు విపరీతంగా వృద్ధి చెంది దాడి చేస్తున్నాయి. ఒక వైపు విద్యుత్ కోత, మరోవైపు రాత్రి వేళ దోమల దాడితో చిన్నారుల మొదలుకొని వృద్ధుల వరకు ఉక్కపోతకు తట్టుకోలేక కరెంటు ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది. చిన్నారుల నిద్ర కోసం తల్లిదండ్రులు నిద్ర మేల్కొని వారికి విసనకర్రలతో గాలి ఊపుతున్న పరిస్థితి ఉంది. కరెంటు ఓ గంట పాటు ఉంటే మరో అర గంట పాటు తీసివేస్తున్నారు. అలాగే రాత్రి పూట కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉంది. విద్యుత్ కోతలపై సంబంధిత కరెంటు ఆఫీస్‌కు ఎప్పుడు ఫోన్ చేసినా పని చేయడం లేదని వినిపిస్తుందని, ఒకవేళ పని చేసినా కొంతమంది సమాధానం చెబుతున్నారు. మరి కొంతమంది మాత్రం ఫోన్ కూడా ఎత్తడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పగటి సమయంలో విద్యుత్ లేకపోతే చెట్ల కింద కాలయాపన చేస్తున్నారు. రాత్రి సమయంలో కరెంటు పోతే దోమలు ఉక్కపోతకు తట్టుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి పల్లెల్లో కరెంటు కోతలు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల

సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

ప్రజాశక్తి - నంద్యాల

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా సమావేశం యూనియన్ జిల్లా నాయకురాలు ఈశ్వరమ్మ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి కెఎంబి.గౌస్‌లు హాజరై మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులకు రెండు నెలల పెండింగ్ వేతనాలు ఉన్నాయని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులు ఉదయం 7 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు స్కూళ్లలో పని చేస్తున్నారని, వారి పనికి తగిన వేతనం ఇవ్వడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రమ దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, వంట పాత్రలు ఇవ్వాలన్నారు. కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, రాజకీయ వేధింపులు అరికట్టాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో శకుంతల, మేరీ, పుష్పావతి, మహమ్మద్ బి, మార్తమ్మ, గ్రేసమ్మ, నాగమ్మ, చెంచమ్మ, అనితమ్మ, నాగలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి నాగరాజు

నీటి సరఫరాలో ఇబ్బందులు

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో మరమ్మతులకు గురైన 49 బోర్లకు వారం రోజుల్లో రిపేర్లు చేయించి నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, ఉపాధి హామీ తదితర పనుల ప్రగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జల జీవన్ మిషన్ కింద ఇంకా ప్రారంభించని 51 పనులను వెంటనే ప్రారంభించేందుకు సంబంధిత కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. జగనన్న కాలనీల్లో ఇంటింటికి కొళాయి కనెక్షన్ నిమిత్తం టెండర్లను పిలిచి పనులు ప్రారంభించాలని సూచించారు. పెండింగ్లో ఉన్న 116 కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ల నిర్మాణాలకు సంబంధించి మండల, సబ్ డివిజన్ల వారీగా లక్ష్యాలు కేటాయించి పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మరమ్మతులకు గురైన 1766 సోక్ పిట్లను మూడు రోజుల్లో పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద రోజువారి లేబర్ రిపోర్టింగ్ శాతాన్ని పెంచాలన్నారు. మే మాసానికి సంబంధించి 32 లక్షలకు గాను 19 లక్షల పని దినాలు మాత్రమే కల్పించారని, ఈ నెలాఖరులోగా మిగిలిన లక్ష్యాన్ని వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. మస్టర్ ప్రకారం ఉపాధి కూలీలకు మూడు రోజుల్లో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సన్న, చిన్నకారు రైతులకు 5 వేల హెక్టార్లలో వివిధ రకాల పండ్ల ఉత్పత్తులకు ఉపాధి హామీ కింద చేపట్టాలన్నారు. అమృత సరోవర్ కింద చెరువుల పునరుద్ధరణ పనులు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఎంపీడీవో, ఏపీడీలను ఆదేశించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం కింద పెండింగ్‌లో ఉన్న 152 చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల యూనిట్ల పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. జీవో నెంబర్ 693లోని మార్గదర్శకాల ప్రకారం కుక్కలు, కోతులు, పందులు తదితర మూగజీవాలను సరిహద్దు ప్రాంతాల్లోని సురక్షిత ప్రదేశాలలో వదిలేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డ్వామా పిడి రామచంద్రారెడ్డి, డిపిఒ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

అభివృద్ధిని మరిచిన వైసిపి ప్రభుత్వం

- కబ్జాలు చేస్తున్న ఎమ్మెల్యే, ఎంపీలు
- సండే ఎమ్మెల్యేగా మారిన స్థానిక ఎమ్మెల్యే
- పోరాటగడ్డలో పాదయాత్ర చేయడం నా అదృష్టం
- నంద్యాల బహిరంగ సభలో నారా లోకేష్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాలను అభివృద్ధి చేయకపోగా ఇక్కడ విలువైన భూములను , కబ్జా చేస్తున్నారని, మైనార్టీలు, దళితులను , బహీన వర్గాలను వేదిస్తున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ విమర్శించారు. నంద్యాల నియోజకవర్గంలోకి ప్రవేశించిన లోకేష్ యువ గళం పాదయాత్ర మూలమఠం నుండి నంద్యాల శ్రీనివాస్ సెంటర్ రాజ్ దియోటర్ వరకు సాగింది. శ్రీనివాస్ సెంటర్ బహిరంగ సభలో నారా లోకేష్ మాట్లాడారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి లాంటి సాయంత్ర్య సమరయోధుల పోరాటగడ్డ, మన తెలుగుబిడ్డ పివి.నరసింహారావును ప్రధానిగా చేయడానికి టిడిపి పోటీచేయకుండా గెలిపించిన ఘనత గలగడ్డ, బుడ్డావెంగళరెడ్డి, భూనాగిరెడ్డి, శోభానాగిరెడ్డి వంటి అభివృద్ధి కాముకులు పుట్టిన గడ్డపై పాదయాత్ర చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానన్నారు. నంద్యాల జిల్లా ఏర్పడిన తరువాత చాబోలు, అయ్యలూరు, కొండాపురం, సాంబవరం గ్రామాల్లో 3,500 ఎకరాలను ఇండస్ట్రియల్ జోన్‌గా ప్రకటించారని, రైతుల భూములు ఇండస్ట్రియల్ జోన్‌లో ఉండే నంద్యాలో సండే మాత్రమే కనబడే ఎమ్మెల్యే కుటుంబం భూములు మాత్రం గ్రీన్‌జోన్‌లో ఉంటాయన్నారు. అక్కడ మార్కెట్ ధర ఎక్కువ ఉంది ఇండస్ట్రియల్ జోన్ కారణంగా నష్టపోతున్నామని రైతులు ఆందోళన చేస్తున్నారన్నారు. ఎంపీ బ్రహ్మానందరెడ్డి భూములు, సండే ఎమ్మెల్యే వెంచర్ పక్కనే నంద్యాల-జమ్మలమడుగు నేషనల్ హైవే రోడ్డు- 167 వెళ్లేలా అలైన్మెంట్ అష్ట వంకర్లు తిప్పారన్నారు. రైతులకు నష్టం జరిగేలా మూడు సార్లు అలైన్మెంట్ మార్చారని, రైతుల పోరాటానికి టిడిపి అండగా ఉంటుందన్నానరు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోని రైతులకు న్యాయం చేస్తామన్నారు. నంద్యాల మండలం రాయమలుపురం గ్రామంలో సండే ఎమ్మెల్యే అనుచరుడు శ్రీను శ్మశానాన్ని కబ్జా చేసాడని, నంద్యాల స్టేట్ బ్యాంక్ కాలనిలో ఒక రిటైర్డ్ ఎమ్మార్వోకు చెందిన 22 సెంట్ల భూమిని సండే ఎమ్మెల్యే అనుచరులు కబ్జా చేసారని తెలిపారు. ఆంధ్రప్రగతి బ్యాంకులో పనిచేసే మ్యానేజర్‌కు ఎన్‌జిఒ కాలనీలో ఉన్న 20 సెంట్ల భూమిని నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా చేసారన్నారు. నంద్యాల టౌన్ బొగ్గులైన్‌లో 40 ఏళ్లుగా ఉంటున్న పేదల ఇళ్లు తొలగించి ఎంపీ బ్రహ్మానంద రెడ్డి ఆసుపత్రి కి వెళ్లే రోడ్డు విస్తరించాలని చూస్తున్నారన్నారు. కుందూ నదిని సండే ఎమ్మెల్యే దోచేస్తున్నారని ఒక్కో కిలోమీటర్ ఒక్కో అనుచరుడుకి కేటాయించి మట్టి దోచేస్తున్నారని ఎమ్మెల్యే శిల్పా రవి పైన ఆరోపణలు చేశారు. టిడిపి హయాంలో వేల టిడ్కో ఇళ్లు నిర్మిస్తే వాటిని ప్రజలకు ఇవ్వలేని దద్దమ్మ సండే ఎమ్మెల్యే ఇక్కడ ఉన్నాడని విరుచుకుపడ్డారు. మెడికల్ కళాశాలను నంద్యాల ఎమ్మెల్యే అడ్డుకున్నట్లు ఆధారాలతో రుజువుచేస్తే రాజీనామా చేస్తారా అని లోకేష్ సవాల్ విసిరారు. ఆత్మహత్య చేసుకోవడం మైనార్టీలు మహాపాపంగా భావిస్తారని, అలాంటిది నంద్యాలలో మైనార్టీలపై జరుగుతున్న దాడులు, వేధింపుల గురించి తెలుసుకున్న తరువాత నాకు కన్నీరు ఆగలేదన్నారు. ఊసరవెల్లి జగన్ సీఎం అయ్యాక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుందని కేవలం వైసిపి నాయకుల వేధింపుల వల్లే వాళ్లు ఆత్మహత్య చేసుకున్నారని, ఇప్పటి వరకూ దోషులకు శిక్షపడక పోవడం దురదృష్టకరమన్నారు. ముగ్గురు పిల్లలతో కరిముల్లా భార్య పడుతున్న బాధలు జగన్‌కు కనపడవా అని ప్రశ్నించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో అమలు చేసిని అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మైనార్టీలు సంక్షేమం కోసం ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామన్నారు. . మీకు ఇప్పుడు వైసిపిలో కనీస గౌరవం దక్కుతుందా ఒక్క టిడిపిలోనే అందరికి గౌరవం దక్కుతుందన్నారు. పాదయాత్రలో టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు ఎమ్మెల్సీ ఎన్ఎండి ఫరూక్, జిల్లా అధ్యక్షులు గౌరు వెంకట్ రెడ్డి, నంద్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యేలు బ్రహ్మానందరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, గౌరు చరిత, మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తఫా అహ్మద్, మైనార్టీ నాయకులు ఎన్ఎండి ఫిరోజ్, కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నంద్యాలలో చేపట్టిన పాదయాత్రలో నారా లోకేష్

బహిరంగ సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

- రెండు గ్రూపులలో ఒకే సభ్యులు
- సభ్యులకు తెలియకుండానే బ్యాంకు రుణాలు - రూ. 4 లక్షలు స్వాహా

ప్రజాశక్తి - గడివేముల

మండలంలోని పెసరవాయి గ్రామానికి చెందిన బుక్ కీపర్ శివమ్మ పొదుపు గ్రూపు సభ్యులను బురిడి కొట్టించింది. గడివేముల స్టేట్ బ్యాంకు నందు నిలిచిపోయిన వెన్నెల గ్రూపులోకి ఇతర గ్రూపులో ఉన్న 6 మంది పొదుపు మహిళలను, కొత్తవారిని నలుగురిని చేర్చారు. నిలిచిపోయిన వెన్నెల పొదుపు లక్ష్మి సంఘంను బినామీ పేర్లతో ఏర్పాటు చేసింది. కొంతమంది మహిళలను మభ్యపెట్టి సంఘం ఏర్పాటు చేసి నిలిచిపోయిన గ్రూప్ అకౌంట్ నెంబరు బుక్ కీపర్ సొంత డబ్బులతో లక్ష రూపాయలు డిపార్ట్ చేసి బ్యాంకు వారికి మోసం చేసి నాలుగు లక్షలు రూపాయలు రుణం పొందారు. ఈ గ్రూపులో రుణం పొందిన ఆరు మంది మహిళలు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో వివిధ రకాల గ్రూపుల పేరుతో రుణాలు తీసుకొని చెల్లిస్తున్నారు. బుక్ కీపర్ శివమ్మ మాయగుమాటలతో పొదుపు మహిళలు మోసపోయారు. పొదుపు సంఘాల అధికారుల ప్రమేయంతోనే ఈ తతంగం అంతా జరిగిందని కొందరు మహిళలు చెబుతున్నారు. బ్యాంకు ఇచ్చిన తీర్మానంలో సిసి సంతకాలతో ఆధారాలు బయటపడ్డాయి.



బండ లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న యాట మద్దిలేటి

ముగిసిన విగ్రహ ప్రతిష్ట వేడుకలు

- హోరాహోరీగా బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో అభయ ఆంజనేయస్వామి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట వేడుకలు బుధవారం ముగిశాయి. నూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను బాచేపల్లి గ్రామానికి చెందిన పుల్లయ్య శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలను చూడటానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు రుద్రవరం గ్రామానికి చెందిన అన్నదాత ఓబులయ్య భోజన వసతులను మూడు రోజుల పాటు ఏర్పాటు చేశారు.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు : విగ్రహ ప్రతిష్ట వేడుకల సందర్భంగా ఎద్దుల బండలాగుడు పోటీలు జరిగాయి. కడప, కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన 11 జతల ఎద్దులు పాల్గొన్నాయి. ఈ పోటీలను యాట మద్దిలేటి ప్రారంభించారు. గెలుపొందిన ఎద్దులకు రూ. 30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు, రూ.5 వేలు ప్రకారం నగదు నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

అనారోగ్యంతో టిడిపి నాయకుడు మృతి

- నివాళులర్పించిన బిసి ఇందిరా

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని ఇల్లూరు కొత్తపేట గ్రామానికి చెందిన టిడిపి నాయకులు దస్తగిరి (54) అనారోగ్యంతో బుధవారం మతి చెందారు. విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా గ్రామానికి చేరుకుని దస్తగిరి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

గ్రంధాలయాలను ఉపయోగించుకోవాలి

ప్రజాశక్తి - కొత్తపల్లి : వేసవికాలంలో చిన్నారులు గ్రంధాలయాలను ఉపయోగించుకోవాలని గ్రంధాలయ అధికారి కౌసల్య తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. చిన్నారులు పగటి సమయంలో ఎండలో తిరగకుండా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన విజ్ఞాన శిబిరంలో పాల్గొనాలన్నారు. ప్రతిరోజు చిన్నారుల కోసం క్యారం, చెస్, రింగు స్కిప్పింగ్ వంటి ఆటలతో పాటు మధ్యాహ్న సమయంలో పుస్తకాలు, పేపర్లు చదవడం వంటి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

క్రీడాభివృద్ధికి ప్రోత్సాహం : వైసిపి

ప్రజాశక్తి - చాగలమర్రి

జిల్లాలో బేస్‌బాల్ క్రీడాభివృద్ధికి తమవంతు ప్రోత్సాహం, సహకారం ఉంటుందని ఉమ్మడి కర్నూలు జిల్లా బేస్‌బాల్ సంఘం చైర్మన్, వైసిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ బాబులాల్ తెలిపారు. ఇటీవల అనంతపురంలో జరిగిన 5వ రాష్ట్రస్థాయి సీనియర్స్ బేస్‌బాల్ పోటీల్లో విజేత నిలిచిన ఉమ్మడి కర్నూలు జిల్లా జట్టుకు చాగలమర్రిలోని వైసిపి కార్యాలయంలో బుధవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తున్నారన్నారు. బేస్‌బాల్ క్రీడాభివృద్ధికి ఎల్లవేళలా తమ వంతు కృషి ఉంటుందన్నారు. క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరచితే జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయి పోటీల్లో విజేతగా నిలిచిన ఉమ్మడి కర్నూలు జిల్లా జట్టు క్రీడాకారులను, జిల్లా అధ్యక్షుడు రమణయ్య, కార్యదర్శి సుబ్బయ్య, వ్యాయామ సంచాలకులను చైర్మన్ బాబులాల్, వైసిపి మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రఫి, చక్రం బీడి, రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త ముల్లా షబ్బీర్ అహమ్మద్, గేట్లమాబులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్ఏపి అధ్యక్షుడు నాగేంద్ర, వ్యాయామ సంచాలకులు దాదాపీర్, శ్రీనివాసులరెడ్డి, నరసింహ, దేవేంద్ర, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి, జాఫర్ వలి తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి బేస్‌బాల్ విజేత జట్టుతో వైసిపి నాయకులు

హజ్ యాత్రికులకు రూ.80 వేలు భారం తగ్గింపు

- ముస్లిం మైనారిటీ నాయకులు

ప్రజాశక్తి - వెలుగోడు

రాష్ట్ర ప్రభుత్వం తరుపు నుండి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హజ్ యాత్రికులకు రూ.80 వేలు భారం తగ్గింపు చేశారని నంద్యాల జిల్లా మైనారిటీ నాయకులు యూనూస్ భాష, జిల్లా కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ సులేమాన్ తెలిపారు. ఆర్థిక భారం తగ్గించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సిఎం చిత్రపటానికి వారు బుధవారం పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంతకుముందు హజ్ యాత్రికులు హైదరాబాద్ నుండి వెళ్లేవారని, ప్రస్తుతం విజయవాడ నుండి వెళ్లే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేసిందని తెలిపారు. కొత్తగా నియమించబడిన విమానా సర్వీసులలో విజయవాడ ఒకటని అన్నారు. ఇక్కడి నుండి హజ్ యాత్రకు వెళ్లే వారికి రూ. 80 వేలు అధిక భారం పడనుందని కేంద్రంలో ప్రస్తావించగా కేంద్ర ఆర్థిక మంత్రి స్మృతి ఇరానీ కొత్తగా నియమించబడిన సర్వీసులలో అదనపు భారం మోయక తప్పదని ఆమె అన్నారని తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ అదనపు భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నుండి 1814 మంది హజ్ యాత్రకు బయలుదేరుతున్నారని, అందులో వెలుగోడు మండలం నుండి 12 మంది వున్నారని అన్నారు. ఇందుకు డిప్యూటీ సిఎం అంజాద్ భాష, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కృషి అమోఘమని, వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మైనారిటీలు

లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

ఈ నెల 19న బనగానపల్లె నియోజకవర్గంలోకి ప్రవేశిస్తున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి కోరారు. బుధవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో పాదయాత్రపై మాజీ ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలోకి ఈ నెల 19న నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రవేశిస్తుందని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అంబాల రామకృష్ణారెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు పివి కుమార్ రెడ్డి, వాణిజ్య విభాగం నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరమణ నాయక్, నంద్యాల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కృష్ణ నాయక్, బిసి సెల్ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పెద్దరాజుపాలెం భూషన్న, పాతపాడు, మిట్టపల్లె సర్పంచ్‌లు బెడదల మహేశ్వరరెడ్డి, తులసి రెడ్డి, పట్టణ ఉపసర్పంచ్ పురానుద్దీన్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, యాగంటి పల్లె ఉపసర్పంచి బండి మౌళేశ్వర రెడ్డి, నాయకులు లాయర్ నాగేంద్ర రెడ్డి, తపాల పెద్ద దస్తగిరి, పసుపల బాల నాయుడు, షేక్షావలి, కామేష్, టిప్ టాప్ కలాం, రాయలసీమ సలాం, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిపిఎం సానుభూతి పరుడు మృతి

- పలువురి సంతాపం

ప్రజాశక్తి - నంద్యాల

జె.తేజ మద్దిలేటి (ఫైల్)

నంద్యాలకు చెందిన సిపిఎం సానుభూతి పరుడు జె.తేజ మద్దిలేటి (75) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలిసిన సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు, బి.శంకరయ్య, న్యాయవాదులు జి.రమణ, పి.శ్రీనివాసులుతో పాటు పలువురు ప్రముఖులు తేజ మద్దిలేటి భౌతిక కాయానికి నివాళు లర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు బి.శంకరయ్య మాట్లాడుతూ జె.తేజ మద్దిలేటి 1973లో తనతో పాటు ఎస్ఎఫ్ఐలో జాయింట్ సెక్రటరీగా పని చేశారని అన్నారు. అప్పట్లో ధరలు తగ్గించాలని జరిగిన ఉద్యమంలో చురుకైనా పాత్ర పోషించాడని గుర్తు చేశారు. అనంతర కాలంలో మెడికల్ కాలేజీలో జూనియర్ అనాలసిస్ట్‌గా పని చేస్తూ, అభ్యుదయ గీతాలు రచిస్తూ సిపిఎం, ప్రజాసంఘాల సమావేశంలో చదివి వినిపించడం, ప్రజల్లో చైతన్యం కోసం పని చేశారని తెలిపారు. విద్యార్థి దశ నుండి అభ్యుదయ భావాలు కలిగిన మద్దిలేటి మరణం బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు.

దేవస్థానం అభివృద్ధికి కృషి : చైర్మన్

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తామని దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ చక్రపాణి రెడ్డి తెలిపారు. బుధవారం శ్రీశైల దేవస్థానం పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశంలో 35 అంశాలపై చర్చించామని తెలిపారు. చర్చకు వచ్చిన 35 అంశాలలో 28 అంశాలు ఆమోదించామని, ఇందులో ఆరు అంశాలు వాయిదా వేసినట్లు చెప్పారు. ఒక అంశం మాత్రం తిరస్కరించినట్లు తెలిపారు. అనంతరం మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్రమం ఆహ్వాన పత్రికలను అందజేసి ఆహ్వానించారు. సమావేశంలో దేవస్థానం కార్యనిర్వహణ అధికారి లవన్న, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్

కాలిపోతున్న గడ్డి వాములు

ప్రమాదవశాత్తు గడ్డివాములు దగ్ధం

ప్రజాశక్తి - మహానంది

మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో ప్రమాదవశాత్తు రెండు గడ్డి వాములు బుధవారం దగ్ధమయ్యాయి. వివరాలు.. గ్రామానికి చెందిన రైతులు భాషతో పాటు మరొక రైతు గడ్డివాములకు ప్రమాదవశాత్తు నిప్పుఅంటుకొని మంటలు చెలరేగాయి. వెంటనే స్థానికులు గమనించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్ని మాపక శాఖ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. మంటలు ఆర్పేలోపు పశుగ్రాసం మొత్తం కాలిపోయింది. బాధిత రైతులు మాట్లాడుతూ తమ పాడి పశువుల కోసం సుమారు 70 వేల రూపాయలు గల నిల్వ ఉంచిన పశుగ్రాసం కాలి బూడిదయిందని, ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రోగులకు వైద్యసేవలు అందించాలి

ప్రజాశక్తి - బేతంచెర్ల

రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఎంపిపి నాగభూషణ్ రెడ్డి, బేతంచెర్ల పంచాయతీ చైర్మన్ చలం రెడ్డిలు సూచించారు. బేతంచెర్ల పట్టణంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో కో పి హెచ్‌సి ఆరోగ్య కేంద్రం మంజూరు, వైద్యురాలుగా నియమితులైన మౌనిక, నేహతాబ్‌లు బుధవారం ఎంపిపి, చైర్మన్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మంచి వైద్య సేవలు అందించి ప్రశంసలు పొందాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ రామాంజనేయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

20న స్క్రాప్ వాహనాలకు వేలం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఈనెల 20న శనివారం స్క్రాప్ వెహికల్స్‌కు వేలం పాటలు నిర్వహిస్తున్నట్టు సీఐ జీవన్ గంగనాథ్ బాబు తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తహశీల్దార్ ఆధ్వర్యంలో ఈ వేలంపాటలు నిర్వహిస్తున్నామన్నారు. 3 వేల రూపాయలు డిపాజిట్ కట్టి ఈ వేలంపాటలో పాల్గొనాలన్నారు. వేలంలో వాహనాలు దక్కించుకున్న వారు జీఎస్టీ 18 శాతం అదనంగా చెల్లించాలన్నారు. ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్‌లో 102 సిఆర్పిసి కింద స్వాధీనం చేసుకోబడిన ఒక షిఫ్ట్ డిజైర్ కార్, 11 మోటార్ సైకిల్లు (స్క్రాప్ వెహికల్స్) నంద్యాల ఆర్డిఓ నిర్ణయించిన ధరల ప్రకారమే వేలం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిఐ

స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచెర్ల మండలంలోని పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీలో 75 శాతం స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు డిమాండ్ చేశారు. డోన్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి కోసం సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన సమరభేరి జీపు జాతా మండలంలోని సిమెంట్ నగర్ గ్రామం నుండి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాణ్యం సిమెంట్ పరిశ్రమలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. వేల ఎకరాల ప్రభుత్వ భూములను తీసుకొని పరిశ్రమలు స్థాపించి స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువకులకు ఉపాధి లేకపోవడంతో ఇతర ఆదిలీ దేశాలకు వలసలు వెళ్తున్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రభుత్వ నిబంధన ప్రకారం పరిశ్రమల్లో 75 శాతం స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి సిమెంట్ ఫ్యాక్టరీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. లేని పక్షంలో ఈనెల 26న డోన్ పట్టణంలో భారీ బహిరంగ సభ నిర్వహించి ఉద్యమ కార్యచరణ చేపడతామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి పి.సుంకయ్య, వ్యకాస జిల్లా కార్యదర్శి కె.రాధాకృష్ణ, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి .మోట రాముడు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి సుగుణమ్మ, రైతు సంఘము జిల్లా కన్వీనర్ ఓబులాపురం నారాయణ, బేతంచెర్ల, ప్యాపిలి మండలాల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

జల జాగరణ దీక్ష పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రాయలసీమ సమాజ సమగ్ర అభివృద్ధి కోసం చేస్తున్న సిద్దేశ్వరం జల జాగరణ దీక్షలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి కన్వీనర్ డాక్టర్ శీలం సురేంద్రనాథ్ రెడ్డి కోరారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో సిద్దేశ్వరం జలజాగరణ దీక్ష పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దేశ్వరం అలుగుతోపాటు సీమ సాగునీటి స్థిరీకరణ ప్రాజెక్టులు, వాటికి చట్టబద్ధమైన సాగునీటి హక్కులు, కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం కర్నూల్‌లో ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 31న కొత్తపల్లి మండలం సంగమేశ్వరం దగ్గర నిర్వహించే సిద్దేశ్వరం జలజాగరణ దీక్షను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. మే 31వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి జూన్ 1వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఈ దీక్ష ఉంటుందన్నారు. 2016 మే 31న నిర్వహించిన అలుగు సాధన ఉద్యమం చారిత్రాత్మకమైనదని, ఏ రాజకీయ పార్టీ అండదండ లేకుండా 30 వేల మంది పైగా రాయలసీమ ప్రజలు స్వచ్ఛందంగా తమ సొంత ఖర్చుతో సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన కార్యక్రమానికి హాజరయ్యారన్నారు. అప్పటి ప్రభుత్వం పోలీసులతో అణిచివేయాలని చూసిన దీక్ష విజయవంతం అయిందన్నారు. ఇందులో భాగంగానే జలజాగరణ దీక్ష 7వ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. రాయలసీమకు మద్దతుగా ఏ రాజకీయ పార్టీ ముందుకు రావడంలేదన్నారు. సీమ అభివృద్ధి కోసం ఈనెల 31న చేపట్టే జలజాగరణ దీక్షకు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజకీయ పార్టీల కళ్ళు తెరిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో కో కన్వీనర్లు రామకృష్ణారెడ్డి, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న డాక్టర్ శీలం సురేంద్రనాథ్ రెడ్డి

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

- అరటి పరిశోధన శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి - చాగలమర్రి

అరటి సాగులో సరైన యాజమాన్య పద్ధతులు అవలంబిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ అరటి పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ రేష్మ, డాక్టర్ సునీల్ కుమార్, దత్తా రెడ్డిలు తెలిపారు. బుధవారం మండలంలోని చిన్నవంగలి గ్రామంలో అరటిసాగుపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరటి రైతులు నీటి, ఎరువుల యాజమాన్యం పద్ధతులు, సస్య రక్షణ చర్యలు సకాలంలో చేపడితే తక్కువ ఖర్చుతో మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. అరటి రైతులు అడిగిన సమస్యలకు పరిష్కారాలతో పాటు తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం ఏపిసిఎన్ఎఫ్ వారి ప్రకృతి వ్యవసాయంలో నవధాన్యాల సాగుకు సంబంధించిన గోడపత్రికలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిటిసి లక్ష్మీరెడ్డి, ఉద్యాన అధికారి నరేష్ కుమార్ రెడ్డి, విహెచ్ఏలు శ్రావణి, జయకృష్ణ, ఫరూక్, సిఎన్ఎఫ్ సిబ్బంది నరేష్, రైతులు పాల్గొన్నారు.

రైతులకు అరటి సాగుపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

ఆర్‌బికెల్లో విత్తనాలు, ఎరువులు ఉంచాలి

నకిలీలపై దాడులు ముమ్మరం చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమయ్యేలోపు రైతులు విత్తనాలు, ఎరువులకు ఇబ్బందులు పడకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సామూన్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఖరీఫ్ ముందస్తు ప్రణాళికపై వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ నిశాంతి.టి, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు నకిలీ విత్తనాలు, ఎరువుల బారిన పడకుండా విత్తన, ఎరువు విక్రయ దుకాణాలపై దాడులు ముమ్మరం చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 2.98 లక్షల హెక్టార్లకు కావలసిన ఎరువులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఎంఆర్పి రేట్ల కన్నా అధికంగా విక్రయించినట్లయితే సంబంధిత డీలర్ల పై చర్య తీసుకోవాలన్నారు. పట్టణంలో ఉన్న 171 సీడ్ అవుట్ లెట్లను క్షుణ్ణంగా తనిఖీ చేసి నివేదికలు అందజేయాలని డిఏఓను కలెక్టర్ ఆదేశించారు. పొలంబడి ద్వారా రైతుల్లో ఎరుల విక్రయం, నకిలీ విత్తనాల బెడదపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని ఇందుకు సంబంధించి పంట నష్టపరిహార నివేదికలను ప్రభుత్వానికి పంపించామన్నారు. ఉద్యాన పంటల ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పశువైద్యశాలల్లో వెటర్నరీ డాక్టర్లు అందుబాటులో ఉండి పశు వైద్య చికిత్సలను అందించాలని కలెక్టర్ పశుసంవర్ధక అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని మండలాల వ్యవసాయ శాఖ ఏడిలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే అంగన్‌వాడీ సరుకులు : సిడిపిఒ

ప్రజాశక్తి - డోన్

జులై ఒకటో తేదీ నుంచి గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు ఇంటి వద్దకే అంగన్ వాడీ సెంటర్ నుంచి సరుకులు పంపిణీ చేస్తామని డోన్ ఐసిడిఎస్ సిడిపిఒ ఎస్.షంషాద్ బేగం బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలలో గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు ప్రస్తుతం పౌష్టికాహారంతో కూడిన భోజనం పెడుతున్నారని తెలిపారు. అయితే గర్భవతులు, బాలింతలు భోజనానికి రావడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందులో భాగంగా సర్వే నిర్వహించగా ఇంటికే సరుకులు ఇస్తే బాగుంటుంది అని లబ్ధిదారులు అన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నెలకు సరిపడా సరుకులు బియ్యం, పప్పు, ఆయిల్, పాలు, గుడ్లు, వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లలో ఆరు రకాలు జొన్నపిండి, రాగి పిండి, అటుకులు, బెల్లం చెక్కీలు, ఖర్జూరాలు, బెల్లం ఇంటి వద్దకే అందిస్తామని తెలిపారు. గర్భవతులు, బాలింతలు ఇచ్చిన సరుకులను ఇంట్లో తినాలని సూచించారు. ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు బాలామృతం గుడ్లు, పాలు ఇంటికి అందజేస్తామని తెలిపారు.

శ్రీ సాయిరాం విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - నందికొట్కూరు

విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించకుండా నిర్వహిస్తున్న నందికొట్కూరు పట్టణంలో ఉన్న శ్రీ సాయిరాం జూనియర్, డిగ్రీ కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డక్క కుమార్ మాట్లాడుతూ శ్రీ సాయిరాం జూనియర్, డిగ్రీ కళాశాలలో ఒకే బాత్ రూమ్ ఉండడం వలన విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని తెలిపారు. ఉన్న బాత్రూం కూడా రేకుల షెడ్లతో కూడినది ఉందని, ప్రచారంలో మాత్రం విశాల తరగతి గదులు, ఆహ్లాదకరమైన వాతావరణం అంటూ ఊదరగొడుతున్నారని చెప్పారు. కళాశాల కెజి రోడ్డును ఆనుకొని కొత్త బస్టాండ్, ఆవరణ దగ్గరలో ఉండడం వలన శబ్ద కాలుష్యం ద్వారా విద్యార్థులకు చదువుకోవడానికి చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతూ కనీస మౌలిక సదుపాయాలు లేని కళాశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కళ్యాణ్, వరుణ్, రవీందర్ పాల్గొన్నారు.

జీలుగ, పిల్లిపెసర విత్తనాలు మంజూరు : ఎఒ

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగుండ్ల మండలానికి 30 క్వింటాళ్ల జీలుగలు, 10 క్వింటాళ్ల పిల్లిపెసర విత్తనాలు మంజూరయినట్లు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ జీలుగ క్వింటా రూ.7900 కాగా రైతు వాటా క్వింటాకు రూ. 3950, పిల్లిపెసర క్వింటా రూ.9700 కగా రైతు వాటా క్వింటా రూ.4850లకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై అందజేస్తున్నట్లు చెప్పారు. ఒక్కో రైతుకు గరిష్ఠంగా 5 ఎకరాలలోపు విత్తనం అందజేయనున్నట్లు తెలిపారు. కావున జీలుగలు, పిల్లిపెసర విత్తనాలు అవసరమైన రైతులు రైతు భరోసా కేంద్రాలను సందర్శించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

19న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో ఈ నెల 19న శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పివి సుబ్బారెడ్డి బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండల అధ్యక్షులు గజ్జల రాఘవేంద్ర రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో విద్య, వైద్య, జగనన్న సంపూర్ణ హక్కు, తాగునీరు, పారిశుధ్యం, జాతీయ ఉపాధి హామీ పథకం, విద్యుత్ సమస్యలు, పంచాయతీరాజ్ పనులు, వ్యవసాయ శాఖ, రెవెన్యూ తదితర శాఖలపై జరుగుతున్న అభివృద్ధిపై చర్చ జరుగుతుందని తెలిపారు. మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

బంగారు పళ్లెం బహూకరణ

ప్రజాశక్తి - శ్రీశైలం : శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవస్థానానికి గుంటూరుకు చెందిన ఎం.నాగ ప్రసాద్ బంగారు పళ్లెంను బుధవారం బహూకరించారు. 245 గ్రాములు బరువు కలిగిన ఈ బంగారు పళ్లెం విలువ సుమారు రూ. 13,36,000 కలిగి ఉంటుందని దాతలు తెలిపారు. ఈ బంగారు పళ్లెంను దేవస్థానం సమావేశపు మందిరంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ చక్రపాణి రెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న, ధర్మకర్తల మండలి సభ్యులకు అందజేశారు. దాతలకు శేష వస్త్రాలను, ప్రసాదాలను ఆలయ అధికారులు అందజేశారు.

ఆర్‌బికెను ఎఒ తనిఖీ

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల : మండలంలోని ఇటిక్యాల గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని మండల వ్యవసాధికారి పవన్ కుమార్ బుధవారం తనిఖీ చేశారు. రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు ఫిరోజ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - మహానంది : మహానంది మండలం గాజులపల్లి గ్రామం శివార్లలో ఉన్నశైలు గోడౌన్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. స్థానికుల వివరాల మేరకు.. గాజులపల్లి ఎస్సీ కాలనీకి చెందిన నరేంద్ర, ఐలూరు గ్రామానికి చెందిన శివ కేశవ్‌లు ఇద్దరు ద్విచక్ర వాహనంపై సొంత పనుల నిమిత్తమై నంద్యాలకు వెళుతుండగా వెనుక వైపు పత్తి మూటను ఉంచుకొని అతివేగంతో మరొక ద్విచక్ర వాహనం వచ్చి ఢీకొట్టింది. దీంతో శివ కేశవ్ స్పృహ కోల్పోయి తీవ్ర గాయాలయ్యాయి. నరేంద్రకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని రోడ్ సేఫ్టీ పోలీసు అధికారులు వెంటనే నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

సిఎండి దృష్టికి ఎస్‌సిల సమస్యలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : ఉమ్మడి కర్నూలు జిల్లాకు ఎపిడిసిసిపిఎల్ సిఎండి సంతోష్ రావు వచ్చిన సందర్భంగా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ నంద్యాల డిస్టిక్ చిటికెల సలోమి ఎస్‌సి, ఎస్‌టిల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం బుధవారం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్‌టిలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు త్వరగా ఇవ్వాలని కోరారు. ఆపరేటర్ పోస్టులు, ఆఫీసుల్లో కాంట్రాక్ట్ పోస్టు రోల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఎస్సీ, ఎస్టి వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కింద జాబ్ చేస్తున్న వారికి రూ.15 వేలు గౌరవ వేతనం ఇస్తున్నారని, ఇది ఏమాత్రం సరిపోదని, రూ.30 వేలకు పెంచాలని కోరారు.

తాగునీటి సమస్య రానివ్వం

ప్రజాశక్తి - రుద్రవరం : మండలంలోని టి.లింగందిన్నె పంచాయతీ పరిధిలో వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రానివ్వమని సర్పంచి మీసాల లక్ష్మీదేవి చిన్న కృష్ణ తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ టి.లింగం దిన్నె పంచాయతీ పరిధిలోని రామాపురం గ్రామంలో ముందస్తుగా వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు కొత్తగా బోరు వేయించి, అందులో చేతి పంపును ఏర్పాటు చేయించామన్నారు. గ్రామ ఉపసర్పంచి ఇమామ్ వలీ, మాబు పర్యవేక్షణలో చేతిపంపును ఏర్పాటు చేశామన్నారు.

ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే గడప గడప : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్క ఎమ్మెల్యే ప్రజలలో ఉండి వారి సమస్యలు తెలుసుకోవాలని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి తెలిపారు. బుధవారం నంద్యాలలోని 2వ వార్డులో కౌన్సిలర్ సాధిక్ బాషా ఆధ్వర్యంలో 105వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి లబ్ధిదారులకు సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తూ వాటిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలలో తిరుగుతున్నప్పుడు వారు చూపిస్తున్న అభిమానం, ఆప్యాయత ఎంతో సంతోషంగా ఉందన్నారు. వచ్చే 2024 ఎన్నికలలో కూడా ప్రజలు నంద్యాలలో వైఎస్ఆర్‌పిని ఆదరిస్తారని ఎంతో నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, మున్సిపల్ వైస్ చైర్మన్స్ గంగిశెట్టి శ్రీధర్, పాంశావళి, కౌన్సిలర్స్ సమ్మద్, తమిమ్, కోఆప్షన్ సభ్యులు సలాముల్లా, వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, రహమతుల్లా, దండి సుధాకర్, వార్డు నాయకులు, మాజీ కౌన్సిలర్ మూర్తుజ తదితరులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. బండి ఆత్మకూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేకు ఎంపిపి దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, మాజీ ఎంపిపి వెంకట్రాంరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ ముడివేల పుల్లారెడ్డి, వైసిపి కన్వీనర్ బారెడ్డి శ్రీనివాసరెడ్డి, యువ నాయకులు, ఉప సర్పంచి అవుతాల నాగేశ్వర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు జమాల్ తదితరులు ఘనంగా గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం గడపగడపకు కార్యక్రమం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కేకును కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి, వారు పొందిన లబ్ధిని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు, వెలుగోడు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు లాలం రమేష్, సర్పంచ్ ముంతల విజయభాస్కర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ దూరం శివలింగం, యువ నాయకుడు డీప్ రెడ్డి చిన్న నారాయణరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వంద రోజుల సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు తినిపిస్తున్న నాయకులు

గృహాల నిర్మాణం పూర్తి చేయాలి : డిఇ

ప్రజాశక్తి - పగిడ్యాల

జగనన్న కాలనీలో స్థలాలు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని హౌసింగ్ డిఇ ప్రభాకర్ సూచించారు. బుధవారం మండలంలోని లక్ష్మాపురం-2, 3వ సచివాలయాల పరిధిలోని లబ్ధిదారులకు గృహ నిర్మాణాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఇ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు ఇండ్ల నిర్మాణ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం కింద ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. పూర్తి చేస్తే బిల్లులు పెండింగ్ లేకుండా ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని నెహ్రూనగర్-1,2 సచివాలయ పరిధిలోని విఆర్ఒ, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లను, మహిళా పోలీసులలకు లబ్ధిదారులకు అవగాహన కల్పించే విధంగా సూచనలు, సలహాలు ఇచ్చారు. వీరిని ఒక కమిటీగా ఏర్పాటు చేసి, ఒక్కొక్క అధికారికి పదిమంది లబ్ధిదారుల చొప్పున ఏర్పాటు చేసి వారి ఇండ్లకు వెళ్లిపూర్తిగా అవగాహన కల్పించి ఇండ్ల నిర్మాణం చేపట్టుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే పగిడ్యాల సచివాలయం పరిధిలో ఎంపీడీవో వెంకటరమణ లబ్ధిదారులకు అవగాహన కల్పించారు.

లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న హౌసింగ్ డిఇ ప్రభాకర్

స్థానికుల మధ్య చిచ్చు రేపుతున్న యువగళం

- మైనారిటీ నాయకులు

టిడిపి నారా లోకేష్ యువగళం పాదయాత్ర స్థానికుల మధ్య చిచ్చు రేపుతోందని జిల్లా మైనారిటీ నాయకులు యూనూస్ భాష అన్నారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆత్మకూరులో యువగళం పాదయాత్ర జరిగే సమయంలో మైనార్టీ సీనియర్ నాయకులు అహ్మద్ హుస్సేన్‌ను స్టేజి మీదికి పిలవకుండా చేశారని, స్టేజీపైకి వస్తున్న ఆయనను కిందికి తోసేసారని, టిడిపిలో మైనారిటీలకు విలువ లేదన్నారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిని చీటింగ్ చక్రపాణి అని నారా లోకేష్ ప్రస్తావిస్తే, ఎమ్మెల్యే లోఫర్ లోకేష్ అంటూ సంభాషణ సాగిందని, అదేవిధంగా నంద్యాలలో ఏవి సుబ్బారెడ్డి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ మధ్య వార్ టిడిపిలోనే జరుగుతుందని, ఇటువంటి సంఘటనలు స్థానికుల మధ్య ఘర్షణలకు దారితీస్తుందని, ఇదేనా యువగళం పాదయాత్ర ఉద్దేశ్యమని ఎద్దేవా చేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ప్రశాంతతకు మారుపేరని అన్నారు. ఈ సమావేశంలో జబీవుల్లా, మౌలానా గఫూర్, అన్సర్, వెల్డింగ్ వలి, క్రాంతి వికలాంగుల స్కూల్ ఆరిఫ్ పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకోవాలి

ప్రజాశక్తి - రుద్రవరం

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని నూతల సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్, రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా నూతల సెక్షన్ సిబ్బంది నాగేంద్రయ్య, రామకృష్ణ, ప్రొటెక్షన్ వాచర్ దానమయ్య, ముత్తలూరు గ్రామ ఎంపిటిసి నంద్యాల విజయ లక్ష్మి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, కూరగాయలకు, కిరాణా షాప్‌కు వెళ్లేటప్పుడు బట్ట సంచులను తీసుకువెళ్లాలని, ప్లాస్టిక్ బ్యాగులను వాడరాదన్నారు. పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, సచివాలయ సిబ్బంది రమేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ సుభాన్, డిజిటల్ అసిస్టెంట్, మహిళా పోలీస్, లలితమ్మ, మెహ్రునిసా బేగం, గ్రామ వ్యవసాయం, గ్రామ స్వచ్ఛ అంబాసిడర్లు రమణ, వెంకటేశ్వర్లు, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

అడవుల సరంక్షణ అందరి బాధ్యత : డిఆర్ఒ

మహానంది : అడవులను సంరక్షించుకోవడం ప్రజలందరి బాధ్యత అని డిఆర్ఒ సుబ్బయ్య అన్నారు. బుధవారం మహానంది మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అటవీ సంరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవిలోని వన్యప్రాణులను కాపాడుకోవడం వల్ల అడవులు మరింత అభివృద్ధి చెందాలన్నారు. అటవీ శాఖ అధికారులకు ప్రజలు సహకారం అందించాలని పేర్కొన్నారు. అడవుల వల్ల పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో జోయా పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్న ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు

వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - డోన్

డోన్ మండలం ఓబుళాపురం మిట్ట వద్ద ఉన్న వృద్ధాశ్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యురాలు శారద, జగన్ మోహన్ దంపతుల మనుమరాలు జోయా పుట్టినరోజు వేడుకలను బుధవారం వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వృద్ధులకు బిస్కెట్ ప్యాకెట్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు ఆర్టీసీ ఆర్ఏ.శాంతి మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో ఉండే వృద్ధులను గౌరవించాలని అన్నారు. వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు జరుపు కోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యురాలు సప్తశైల సుమిత్ర, రాజా సుజాత, విజయలక్ష్మి, మద్దమ్మ, మర్రి సరళ దేవి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి : సిపిఐ

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలో అధికారులు సూచించిన జగనన్న కాలనీలలో స్థలాలు అధికార పార్టీ నాయకుల అనుచరులకు కాకుండా నిజమైన నిరుపేదలను వాలంటీర్ల ద్వారా గుర్తించి ఇవ్వాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణ సమితి ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ పార్టీ ఇల్లు లేని నిరుపేదలకు పక్కా ఇల్లు నిర్మించాలని చెప్పి 32 వేల ఎకరాలను సూచించింది కానీ నంద్యాల పట్టణంలో ఇంతవరకు జగనన్న కాలనీలో పేదలకు ఇంటి స్థలం చూపలేదన్నారు. నంద్యాల పట్టణంలో ప్రభుత్వం సూచించిన మూడు ప్రాంతాలలో త్వరగా లబ్ధిదారులను ఎంపిక చేసి మూడు సెంట్ల ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా ఇంటికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలా జరగని పక్షంలో పట్టణంలో ఉన్న 42 వార్డులలో సిపిఐగా వెరిఫై చేసి నిజమైన లబ్ధిదారులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.సురేష్, సిపిఐ నాయకులు ఎం హబీబ్ బేగ్, సాంబశివుడు పాల్గొన్నారు.

కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డు తప్పనిసరి : ఎఒ

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాల్లో కౌలు రైతులు తప్పనిసరిగా సిసిఆర్‌సి కార్డు లేదా పంట సాగు హక్కు పత్రం తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి.విష్ణు వర్ధన్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సిసిఆర్‌సి కార్డు ఉంటేనే వైయస్సార్ రైతు భరోసా, పంట నమోదు, పంట భీమా, ఇన్‌పుట్ సబ్సిడీ తదితర పథకాలు కౌలు రైతుకు వర్తిస్తాయని చెప్పారు. కావున కౌలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కౌలుకు తీసుకున్న రైతు అందుకు సంబంధించిన అగ్రిమెంట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటో, భూ యజమాని-1బి తదితర జిరాక్స్ కాపీలతో స్థానిక రైతు భరోసా కేంద్రంలో సంప్రదించాలని తెలిపారు.